సిపిఎం నాయకులతో మాట్లాడుతున్న మహిళలు

దసరా దోపిడీ..!

- ప్రయివేట్ బస్సుల్లో ఇష్టారాజ్యంగా చార్జీల వసూళ్లు
- ఖాళీ అవుతున్న సామాన్యుల జేబులు
- నియంత్రణలో అధికారులు విఫలం

పండుగ సీజన్ వచ్చిందంటే ప్రయివేట్ ఆపరేటర్లు వసూళ్ల పండగ చేసుకుంటున్నారు. ఇష్టానుసారంగా బస్సుల చార్జీలను పెంచేసి ప్రయాణికులను నిలువు దోపిడీ చేసేస్తున్నారు. రద్దీకి అనుగుణంగా చార్జీలను బాదేస్తున్నారు. దసరా పండుగతో పాటు వరుస సెలువులు రావడంతో ప్రయివేట్ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు పర్సు ఖాళీ కాక తప్పడం లేదు. పండుగ సీజన్‌లో ప్రయాణికుల నుంచి ఏర్పడిన డిమాండ్‌నే ప్రయివేట్ ట్రావెల్స్ సొమ్ము చేసుకుంటున్నాయి. బస్సు రూటుతో పని లేకుండా చార్జీలను రెట్టింపు చేసేశారు. అదనపు చార్జీలు వసూలు చేయకుండా నియంత్రించాల్సిన రవాణా శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న బహిరంగ విమర్శలు వ్యక్తమవుతున్నాయి...

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఆర్‌టిసిలో ప్రత్యేక బస్సుల్లో కూడా సాధారణ చార్జీలు వసూలు చేస్తుంటే ప్రయివేట్ ట్రావెల్స్ మాత్రం మాములు సర్వీసుల్లోనే అదనపు చార్జీ వసూలు చేసేస్తున్నారు. అదనపు చార్జీలు వసూలు చేయకుండా నియంత్రించాల్సిన రవాణా శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న బహిరంగ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆర్‌టిసిలోని సూపర్ లగ్జరీ బస్సుల్లో కర్నూలు నుంచి హైదరాబాద్‌కు రూ.350 ఉండగా అదే మార్గంలో ప్రయివేట్‌లో నాన్ ఎసి సీటర్‌లో రూ.1500 వరకూ, ఎసి సీటర్‌లో రూ.1,200 నుంచి రూ.2,111, నాన్ ఎసి స్లీపర్‌లో రూ.900 నుంచి రూ.2వేల వరకూ, ఎసి స్లీపర్‌లో రూ.1,749 నుంచి రూ.3,399 వరకూ వసూలు చేస్తున్నారు. పండుగ సెలవులు ముగియడంతో కర్నూలు నుంచి హైదరాబాద్ నుంచి వెళ్లే వారి సంఖ్య ఎక్కువగా ఉండడంతో ఆ రూట్‌లో ప్రయివేట్ ట్రావెల్స్ అధిక మొత్తంలో దండుకుంటున్నాయి. హైదరాబాద్ నుంచి నంద్యాలకు ఎపిఎస్‌ఆర్‌టిసిలో రూ.490 ఉండగా.. అదే మార్గంలో ప్రయివేట్‌లో నాన్ ఎసి సీటర్‌లో రూ.600 నుంచి రూ.1,290 వరకూ, ఎసి సీటర్‌లో రూ.850 నుంచి రూ.2,590, నాన్ ఎసి స్లీపర్‌లో రూ.1,400 నుంచి రూ.3వేల వరకూ, ఎసి స్లీపర్‌లో రూ.1,100 నుంచి రూ.2,990 వరకూ వసూలు చేస్తున్నారు. కర్నూలు నుంచి విజయవాడకు ఆర్‌టిసి సూపర్ లగ్జరీలో రూ.512 చార్జీ ఉండగా ప్రయివేట్‌లో సీటర్‌లో రూ.858 వరకూ వసూలు చేస్తున్నారు. అదే మార్గంలో ఆర్‌టిసి స్లీపర్‌లో రూ.870 ఉండగా ప్రయివేట్‌లో రూ.990 నుంచి రూ.1,130 వరకూ ఉంది. విజయవాడ నుంచి కర్నూలుకు స్లీపర్‌లో రూ.800 నుంచి రూ.1090 వరకూ వసూలు చేస్తున్నారు. పండుగల నేపథ్యంలో రవాణా శాఖ అధికారులు పలు మార్గాల్లో నిరంతరం ప్రత్యేక తనిఖీలు చేయాల్సి ఉంది. ఎక్కువ మొత్తంలో చార్జీలు వసూలు చేసినా, బస్సులకు ఫిట్‌నెస్ లేకపోయినా జరిమానా విధించడంతో పాటు వాహనాలను సీజ్ చేయాల్సి ఉంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆ పరిస్థితి కనిపించడం లేదు. ప్రయివేటు బస్సుల్లో అధిక చార్జీల వసూళ్లను నియంత్రించడంలో రవాణా శాఖ అధికారులు విఫలం అయ్యారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

బ్లాక్‌లోనూ టికెట్లు

పండగ సీజన్‌లో ఊరికెళ్లేందుకు ప్రయాణికులు సీట్ల కోసం నానా తంటాలు పడాల్సి వస్తోంది. వారం రోజుల ముందు నుంచే ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ చేసుకునేందుకు ప్రయత్నాలు మొదలెట్టినా సీట్లు లభించడం లేదు. ఆయా ప్రయివేట్ ట్రావెల్స్ ఆపరేటర్లు ముందుగా టికెట్లను బుక్ చేసేసి ప్రయాణికుల నుంచి వచ్చే డిమాండును బట్టి బ్లాక్‌లో అధిక ధరలకు విక్రయించుకుంటున్నారన్న వార్తలూ వినిపిస్తున్నాయి.

బాధితులకు ఆసరా ఏది..?

- కుటుంబానికి రూ.20 వేలు ఇవ్వాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్

ప్రజాశక్తి - ఆదోని

భారీ వర్షాల కారణంగా సర్వం కోల్పోయిన నిరాశ్రయులైన బాధితులకు ఆసరా కల్పించాల్సిన ఎమ్మెల్యేలు ఎక్కడ అని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ నిలదీశారు. పట్టణంలోని డీఎస్పీ బంగ్లా ప్రాంతంలో భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులను జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వెంకటేశులు, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, నాయకులు గోపాల్, శ్రీనివాసులు, వెంకటేష్‌తో కలిసి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత శనివారం అర్ధ రాత్రి కురిసిన భారీ వర్షానికి నీరు ఇళ్లలో చేరి ఈ ప్రాంతంలో 15 కుటుంబాలు సర్వం కోల్పోయాయని తెలిపారు. వారిని ఆదుకోవడంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్లు కనబడుతోందని మండిపడ్డారు. ఇళ్లలోకి నీరు చేరి నష్టపోయిన బాధిత కుటుంబాలకు రూ.20 వేల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. గత వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణ ప్రజలు అతలాకుతలమయ్యారని తెలిపారు. వర్షాల్లో సర్వస్వం కోల్పోయి వీధిన పడి సహాయం చేసే అధికారుల రాక కోసం ఎదురుచూపులు చూస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని విమర్శించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశులు మాట్లాడుతూ... భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులకు తక్షణ సహాయం అందించడంలో రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు. ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు అందించాలని కోరారు. కూలి పనులు చేస్తే తప్ప పూట గడవని పేద కుటుంబాలు ఉన్న కొద్దిపాటి తిండి గింజలు కూడా భారీ వర్షానికి ఇళ్లలోకి నీరు చేరి నష్టపోయామని స్థానిక మహిళలు సిపిఎం నాయకులతో మొర పెట్టుకున్నారు. ఈ భారీ వర్షాలకు వీధిలైట్లు లేక రోడ్డు సౌకర్యం లేక కారు మబ్బుల్లో విష పురుగుల మధ్య జీవనం సాగించాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఉందని తెలిపారు. గతవారం రోజుల నుంచి తాగడానికి నీరు కూడా సరిగ్గా లేని పరిస్థితి ఉందని వాపోయారు. ఆదోని సబ్ కలెక్టర్, సంబంధిత అధికారులు పరిశీలించి నష్టపోయిన పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఏడుగురు మృతి

- పత్తికొండ, ఎమ్మిగనూరు, కల్లూరులో విషాదం

ప్రజాశక్తి-పత్తికొండ

కర్నూలు జిల్లా పత్తికొండ, ఎమ్మిగనూరు మండలాల్లో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఏడుగురు మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. పత్తికొండ మండలం ముక్కెళ్ల, ఎమ్మిగనూరు మండలం గుడికల్‌లో మంగళవారం విషాద ఛాయలు అలుముకున్నాయి. పత్తికొండ పట్టణంలో తుగ్గలి మండలం ముక్కెళ్ల గ్రామానికి చెందిన సుమన్ భార్య భూమిక (36), కుమార్తె నిఖిత (3), పవన్ భార్య శిరీష(35)లు పండగ సరుకుల కోసం ముక్కెళ్ల నుండి పత్తికొండకు వెళ్లారు. అక్కడ బట్టలు, పండగ సరుకులు తీసుకుని ముక్కెళ్ల ఆటో స్టాండ్‌లో ఆటోలో కూర్చున్నారు. ఆగిఉన్న ఆటోను సవిల్ సప్లయ్ బియ్యం లారీ బ్రేకులు ఫెయిల్ అయి ఢీకొనడంతో ఆటోలో కూర్చున్న ముగ్గురు మృతి చెందారు. కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగి పోయారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అలాగే కల్లూరు మండలం బస్తిపాడు గ్రామానికి చెందిన ఎల్లరాముడు చిన్నటేకూరు వద్ద రోడ్డు దాటుతుండగా కారు ఢీకొని మృతి చెందారు. ఈ సంఘటనలో 33 గొర్రెలు కూడా మృత్యువాత పడ్డాయి.

గోడకూలి ముగ్గురు మృతి : ఎమ్మిగనూరు మండలం గుడికల్ గ్రామంలో సోమవారం అర్ధరాత్రి పక్క ఇంటి రాతి గోడ కూలి రేకుల గుడిసెపై రాళ్ళు పడటంతో గుడిసెలో నిద్ర పోతున్న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. గుడికల్ గ్రామానికి చెందిన తండ్రి నాగరాజు (47), కుమారుడు లక్ష్మీనరసింహ (19), నాగరాజు తమ్ముడు రాజు(40) ప్రాణాలు కోల్పోయారు. తండ్రి నాగరాజు, కొడుకు లక్ష్మీ నరసింహ సంఘటన స్థలంలో మరణించారు. రాజు ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మరణించాడు. దీంతో గుడికల్‌లో తీవ్ర విషాదం నెలకొంది. నాగరాజు తల్లి లక్ష్మీకి తీవ్ర గాయాలయ్యాయి. ఒకే కుటుంబంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోవడంతో రోదనలు చూపరులను కంటతడి పెట్టించాయి.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన
1. నిఖిత (ఫైల్),
2. భూమిక (ఫైల్),
3. శిరీష (ఫైల్)

జోగుళాంబకు కలెక్టర్ పట్టువస్త్రాల సమర్పణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున అలంపూర్ క్షేత్రంలో వెలసిన శ్రీజోగుళాంబసమేత బాలబ్రహ్మేశ్వర స్వామి, అమ్మవార్లకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి పట్టువస్త్రాలను సమర్పించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జోగులాంబ, బాలబ్రహ్మేశ్వరులను దర్శించుకుని పట్టువస్త్రాలను సమర్పించారు. తొలుత బాలబ్రహ్మేశ్వర స్వామి వారికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్‌కు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. పట్టువస్త్రాల సమర్పణ అనంతరం వేద పండితులు వేదాశీర్వచనంతో తీర్థప్రసాదాలను అందజేశారు. కలెక్టర్ వెంట దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ బి.సుధాకర్‌రెడ్డి, అలంపూర్ జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టువస్త్రాలను సమర్పిస్తున్న కలెక్టర్

పత్తి రైతును ఆదుకోవాలి

- ఎకరాకు రూ.30వేల నష్టపరిహారం ఇవ్వాలి
- కల్లూరు మండలం బొల్లవరంలో ఎపి రైతు సంఘం పర్యటన
- జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

అధిక వర్షాలతో నష్టపోయిన పత్తి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ డిమాండ్ చేశారు.

మంగళవారం కల్లూరు మండలం బొల్లవరం గ్రామంలో పత్తి పంటలను పరిశీలించారు. రైతు సంఘం మండల కార్యదర్శి ఎ.కృష్ణ నాయకులు శేఖర్ హాజరయ్యారు. జి.రామకృష్ణ మాట్లాడుతూ... బొల్లవరం గ్రామంలో 300 ఎకరాలకుపైగా పత్తిని సాగు చేసినట్లు రైతులు చెప్పారన్నారు. మే నెలలో పత్తి వేయడం వలన బాగా ఏపుగా పెరిగి పంట దిగుబడి 10 క్వింటాళ్ల వరకు వస్తుందని రైతులు ఆశించారన్నారు. కాయ దశలో ఉన్నప్పుడు వర్షంతో పూత రాలిపోవడం, కాయ కుళ్ళిపోయిందన్నారు. ఒక ఎకరాకు 30 వేలకు పైగా ఖర్చుపెట్టినట్లు రైతు గోపాల్ చెప్పారన్నారు. ఆయన రెండు ఎకరాల 75 సెంట్లు సాగు చేసినట్లు సుమారుగా 25 నుండి 30 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని ఆశించారని,అధిక వర్షం వల్ల కేవలం ఎకరాకు రెండు లేదా మూడు క్వింటాళ్లు మాత్రమే వస్తుందన్నారు. అది కూడా గోగి కావడం వల్ల తక్కువ రేటుకు పోతుందని, ఫలితంగా సుమారుగా రూ.60 నుంచి రూ.70,000 అప్పుల పాలవుతున్నానని రైతులు నాయకుల ముందు వాపోయారు. దీంతో పాటు మొక్కజొన్న గతేడాది అక్టోబరులో నాటినా నీరు సుచ్చు వచ్చి దెబ్బ తిన్నాయని, ఈ సంవత్సరం రైతులు కోలుకునే పరిస్థితి లేదని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే రెవెన్యూ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులను క్షేత్రస్థాయిలో పంపి నష్టపోయిన రైతుల జాబితా తయారుచేసి ఒక ఎకరాకు రూ.30 వేలు నష్టపోయిన రైతులకు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతు సంఘం నాయకులు శేఖర్ ,లక్ష్మీకాంతారెడ్డి, గోపాలు, నాగశేషులు, మస్తాన్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతులతో మాట్లాడుతున్న రామకృష్ణ, నాయకులు

కరపత్రాలను విడుదల చేస్తున్న వాల్మీకి సంఘం నాయకులు

వాల్మీకి జయంతి కరపత్రాలు విడుదల

ప్రజాశక్తి- కోడుమూరు : కోడుమూరు పట్టణంలో పట్టణంలో అక్టోబర్7న జరిగే వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించాలని కోరుతూ కోడుమూరులో వాల్మీకి జయంతి కరపత్రాలను వాల్మీకి సంఘం నాయకులు విడుదల చేశారు. మంగళవారం వాల్మీకి విగ్రహం వద్ద కరపత్రాలు విడుదల చేశారు. వాల్మీకి జయంతి సందర్భంగా స్లో సైకిల్, ముగ్గుల పోటీలు, గోనే సంచితో పరిగెత్తే పోటీలు, బాలికల తాడుతో జంపింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలను అక్టోబర్ 7 న మంగళవారం ఉదయం 8 గంటలకు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రథమ, ద్వితీయ , తృతీయ స్థానంలో నిలిచిన విజేతలకు తగిన పారితోషికం బహుమతిగా అందిస్తామని తెలిపారు. ఈ పోటీలను వాల్మీకి విగ్రహం నుండీ ప్రారంభమై చౌడేశ్వరి దేవాలయం వరకు ఉంటుందని పేర్కొన్నారు. వాల్మీకి సంఘం కమిటీ సభ్యులు లాయరు ప్రభాకర్, బలరాం, మహేష్, మధు, రాజు, శ్రీను, బచ్చు గిద్దయ, నాగరాజు, మద్దిలేటి, నగేష్, లక్ష్మన్న, చంటి, మాదన్న, సంజూ, శివ, అనిల్, రాముడు, అశోక్ పాల్గొన్నారు.

ఉరుసులో ఎంపీ బస్తిపాటి నాగరాజు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల వారు సంతోషంగా ఉన్నారని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలో నిర్వహించిన సయ్యద్ సైఫుల్లా షాఖాద్రి ఉరుసులో ఆయన పాల్గొన్నారు. ఎంపీ దర్గాలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు దర్గాకు చేరుకున్న ఎంపీకి దర్గా నిర్వహకులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామ టిడిపి నాయకుడు మొహమ్మద్‌రఫీ, దర్గా నిర్వాహకులు షబ్బీర్, షహీన్, మున్నా, ఖాదర్, సుభాన్ పాల్గొన్నారు.

గాంధీ జయంతి రోజు మాంసపు దుకాణాలు బంద్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

గాంధీ జయంతిని పురస్కరించుకొని, కర్నూలు నగరంలో కబేళాలు , అన్ని మాంసం దుకాణాలు మూసివేయాలని మాంసం అమ్మకపు దారులకు నగరపాలక సంస్థ ప్రజా ఆరోగ్యాధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్‌రెడ్డి మంగళవారం ఒకప్రకటనలో పేర్కొన్నారు. ఎక్కడ కూడా జంతువులను వధించరాదని, మాంసం విక్రయించరాదని, హోటల్స్ , రెస్టారెంట్లలో మాంసం విక్రయించ రాదన్నారు. ఈ నియమాన్ని అతిక్రమించడం చట్టరీత్య నేర ఈ నియమాన్ని అతిక్రమిస్తే వారిపై భారీ జరిమానా విధించి వారి వ్యాపార లైసెన్స్ ను రద్దు చేయడమే కాకుండా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

1,2 తేదీల్లో టమోటా మార్కెట్‌కు సెలవు

ప్రజాశక్తి-పత్తికొండ

ఈనెల 1,2 తేదీలలో టమోటా పంట సరుకును మార్కెట్ యార్డ్‌కు తీసుకురావద్దని పత్తికొండ మార్కెట్ యార్డ్ సెక్రటరీ కార్నలిస్ తెలిపారు. దసరా పండగ పురస్కరించుకొని మార్కెట్‌కు రెండు రోజులు సెలవు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. 3వ తేదీ యధావిధిగా మార్కెట్లో టమోటా క్రయవిక్రయాలు జరుగుతాయని తెలిపారు.

అన్న క్యాంటీన్ల నిరంతర పర్యవేక్షణ

- ఆహార నాణ్యతలో రాజీ పడొద్దు-పరిసరాల పరిశుభ్రత అవసరం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలోని ఐదు అన్న క్యాంటీన్లపై కోఆర్డినేటర్ల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని, ప్రతి రోజు మూడు పూటలా స్వయంగా తనిఖీ చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. మంగళవారం ఆయన పరిమళనగర్, ప్రభుత్వ ఆసుపత్రి, సెట్కూరు కార్యాలయం సమీపంలోని అన్న క్యాంటీన్లను అకస్మికంగా తనిఖీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు అందించే అన్నపూర్ణ భోజనంలో ఎటువంటి రాజీ ఉండకూడదని, ఆహార నాణ్యతను మూడు పూటలా కచ్చితంగా పరిశీలించాలని సూచించారు. వడ్డించే సమయం, పరిసరాల పరిశుభ్రత, పాత్రల శుభ్రత, శ్రద్ధగా ఆహారం వడ్డించడం అన్నీ తప్పనిసరిగా పాటించాలన్నారు. ఆహారం వడ్డించే సిబ్బంది చేతులకు బ్లౌజులు, రక్షణ వస్త్రాలు వేసుకోవాలన్నారు.

కర్నూలు నగరంలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కమిషనర్ విశ్వనాథ్

అన్నక్యాంటీన్ నిర్వహణను పరిశీలిస్తున్న కమిషనర్ విశ్వనాథ్

అభివృద్ధి పనులను వర్క్ ఇన్‌స్పెక్టర్లు పరిశీలించాలి

నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వద్ద వర్క్ ఇన్‌స్పెక్టర్లు తప్పనిసరిగా ఉండాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. సెంట్రల్ ప్లాజా వద్ద పెయింటింగ్ పనులను స్వయంగా పరిశీలించిన ఆయన, అక్కడ వర్క్ ఇన్‌స్పెక్టర్ అందుబాటులో లేకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో గొర్రెల కాపరి మృతి

33 గొర్రెలు మృత్యువాత

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కల్లూరు మండలం బస్తిపాడు గ్రామానికి చెందిన గొర్రెల కాపరి ఎల్లా రాముడు (55) చిన్నటేకూరు గ్రామం దగ్గర నేషనల్ హైవే రోడ్డు పై గొర్రెలను దాటిస్తుండగా కర్నూలు నుంచి వేగంగా వస్తున్న కారు గొర్రెల మంద పై దూసుకెళ్లింది. గొర్రెల కాపరి రాముడు, 33 గొర్రెలు మృతిచెందాయి. గొర్రెల కాపరి ఎల్లా రాముడు అక్కడికక్కడే మతి చెందాడు. ఎల్లా రాముడికు నలుగురు ఆడపిల్లలు ఉన్నారు. కుటుంబ పెద్ద చనిపోవడంతో ఆ కుటుంబం అనాథ అయిందని, ప్రభుత్వం ఆదుకోవాలని ఆయా సంఘాల నాయకులు కోరారు.

రూ 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
-ఎపి గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం డిమాండ్

కారు ప్రమాదంలో మతి చెందిన గొర్రెల కాపరి ఎల్లా రాముడు కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి మృతి చెందిన గొర్రెలకు ఒక్కోదానికి రూ.పదివేల నష్టపరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాయకులు గోవిందు, రాముడు, శ్రీనివాసులు, వెంకట రాముడు, మల్లేష్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. సంఘటనా స్థలాన్ని జిల్లా గొర్రెల సహకార సంఘం చైర్మన్ శ్రీనివాసులు, కల్లూర్ సింగిల్ విండో చైర్మన్ పర్లశేఖర్, వెంకట్ రాముడు, పెద్దపాడు ధనుంజయ్, వెంకటశివుడు, చిన్నటేకూరు పెద్ద ఈశ్వరయ్య, పందిపాడు భీష్ముడు, చెట్ల మల్లాపురం వెంకట్రాముడు సందర్శించి సంఘటన జరిగిన తీరును పరిశీలించారు.

రోడ్డు ప్రమాద స్థలాన్ని సందర్శించిన సంఘం నాయకులు

గొర్రెల కాపరి కుటుంబానికి రూ.50 లక్షలు చెల్లించాలి

కర్నూలు జిల్లాపరిషత్ : చిన్నటేకూరు సమీపంలోని నేషనల్ హైవేపై కారు ప్రమాదంలో మృతి చెందిన గొర్రెల కాపరి ఎల్ల రాముడు కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, మృతి చెందిన ఒక్కో గొర్రెలకు రూ.20 వేల నష్టపరిహారం చెల్లించాలని కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న, ఉమ్మడి కర్నూలు జిల్లా గొర్రెల సహకార సంఘం చైర్మన్ కెవి. శ్రీనివాసులు, కల్లూరు సింగిల్ విండో చైర్మన్ పర్లశేఖర్, సిపిఎం నాయకులువెంకటరాముడు, చెట్లమల్లాపురం వెంకటరాముడు కె.ఈశ్వరయ్య, కర్నూలు జిల్లా కురువ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంకె.రంగస్వామి మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

ప్రజలకు రక్షణ కల్పించండి : సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

డ్రెయినేజీలో ఇందిరమ్మ కాలనీ ఇల్లు, ప్రధాన రోడ్డు మునిగి పోతున్నాయని అక్కడి ప్రజలకు రక్షణ కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం ప్రతినిధి బృందం గొందిపర్ల గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో పర్యటించింది. జి.రామకృష్ణ, సిపిఎం మండల కార్యదర్శి హుస్సేనయ్య, మండల నాయకులు రాఘవేంద్ర, శ్రీరాములు మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీ మధ్యలో ఉన్న రాముల దేవాలయం డ్రెయినేజీతో మునిగిపోయిన పరిస్థితి అన్నారు. వర్షపు నీరు మురుగనీరు చేరి చెరువును తలపించే విధంగా ఉందన్నారు. ప్రధాన రహదారికి పక్కనే ఉండడంతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణాలు చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. మురుగుకుంటకు పక్కనే జిల్లా పరిషత్ హైస్కూల్, శ్రీసాయి స్కూలు స్థానిక క్లినిక్ ఉండడంతో మరింత ఆందోళన చెందుతున్న పరిస్థితి ఉందన్నారు. విద్యార్థులను స్కూలుకు పంపించాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారన్నారు. వర్షం పెరిగేకొద్దీ రహదారి కనిపించక ప్రయాణాలు చేయలేకపోతున్నారని ప్రజలు వారి దృష్టికి తెచ్చినట్టు తెలిపారు. పెరుగుతున్న మురుగునీరు పక్కనే ఉన్న ఇందిరమ్మ కాలనీలోకి వెళ్లడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. విపరీతమైన దోమలు, ఈగలు మధ్య జీవనం చేస్తున్న పరిస్థితి ఉందని డెంగీ, మలేరియా, టైఫాయిడ్ లాంటి విష జ్వరాల బారిన పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకసార్లు అధికారుల దృష్టికి తెచ్చినా ఏమాత్రం స్పందించడం లేదని ఇది వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలన బృందంలో సిపిఎం సీనియర్ నాయకులు ఆంజనేయులు, కృష్ణ, చంద్రన్న, నాయకులు మునిస్వామి, బీసన్న, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



కొత్త ఉపాధ్యాయులకు అభినందన

ప్రజాశక్తి-సి బెళగల్ : ఇటీవల 20 25 డిఎస్‌సిలో ర్యాంకులు సాధించి ఉద్యో గాలను సా ధించిన ఉపాధ్యాయులకు జిబిఎల్-యుకె ట్రస్ట్ మంగళవారం బురాన్ దొడ్డి హైస్కూలు లో అభినందన సభను ఏర్పాటు చేసింది. హెచ్‌ఎం హకీమ్ బాష సమక్షంలో ట్రస్టు కార్యక్రమ అధ్యక్షులు డాక్టర్ శ్రీరాములు, జి జయ రాముడు, కార్యక్రమ నిర్వహకులు వీర కుమార్, చంద్రశేఖర్‌ల సమక్షంలో సుమారు 45 మంది నూతన ఉపాధ్యాయులను సన్మానించారు. అన్ని గ్రామాల నుండి 45 మంది ఎన్నికవడం వారి కృషి, పట్టుదలను పలువురు పెద్దలు కొనియాడారు. తల్లిదండ్రుల ఆశయాలను ,వారి లక్ష్యాలను సా ధించ గలిగే స్థాయికీ మన ఆలోచనలు ఉండాలన్నారు. సరస్వతి పటంను మొమెంటోను అందజేశారు. విద్యాధికారి ఆడమ్‌బాష పలువురు పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన కమిటీతో ఆనంద్‌బాబు

కెజిబిఎస్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - కోసిగి

కాటికాపరులు, గుంతలు తీసే బేగరుల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మంగళవారం కోసిగిలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సంఘం జిల్లా అధ్యక్షులు ఎమ్‌డి.ఆనంద్ బాబు హాజరయి మాట్లాడారు. శ్మశానంలో గుంతలు తీసే కాటికాపరులందరిని ప్రభుత్వం నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. శ్మశానంలో మరణ ధ్రువీకరణ నమోదు చేసుకున్నందుకు మరో ఇద్దరిని ఉద్యోగులుగా నియమించాలని, కాటికాపరులకు ఆరోగ్య ప్రమాద బీమా సౌకర్యం ప్రభుత్వమే ఉచితంగా చేయించాలని డిమాండ్ చేశారు. వృత్తి పరంగా వారి రక్షణకు అవసరమైన పరికరాలను ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాలన్నారు. శ్మశానంలో వృత్తి చేసే వారందరికీ ప్రభుత్వ గుర్తింపు కార్డులివ్వాలి, కాటికాపరుల పిల్లలకు నాణ్యమైన విద్యనందించాలని, ప్రతి ప్రైవేట్ పాఠశాల, కళాశాలలో ప్రభుత్వమే బాధ్యత వహించి ఉచిత విద్యనందించాలని కోరారు. అనంతరం కాటికాపరులు, గుంతలు తీసే బేగరుల సంఘం మండల అధ్యక్షులుగా ఆవుల నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా రామకోటి, ఫిలిప్, మరో 19 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కెవిపిఎస్ మండల కార్యదర్శి రామకోటి, హనుమంతు, సివిలియ నాయకులు రాముడు పాల్గొన్నారు.

జిఎస్‌టి మార్పులతో పేదలకు ప్రయోజనం

- త్వరలోనే గోనెగండ్లలో అన్న క్యాంటీన్ ఏర్పాటు - ఎమ్మెల్యే బివి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - గోనెగండ్ల

జీఎస్‌టి మార్పులతో పేదలకు ప్రయోజనం చేకూరనుందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ వరలక్ష్మి, డిసిటిఒ రమణారెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని గంజిహళ్లి గ్రామంలో 'సూపర్ జిఎస్‌టి–సూపర్ సేవింగ్స్' నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పేదలకు లబ్ధి చేకూరాలని నాలుగు స్లాబులుగా ఉన్న జిఎస్‌టిని రెండు స్లాబులుగా విభజించినట్లు తెలిపారు. పేదలు అధికంగా కొనుగోలు చేసే సాధారణ వస్తువులపై 12 నుంచి 18 శాతంగా ఉన్న జిఎస్‌టిని 5 శాతానికి తగ్గించినట్లు చెప్పారు. గృహోపకరణాలపై 28 నుంచి 18 శాతానికి తగ్గించిందన్నారు. ప్రజలు కొనుగోలు చేసేటప్పుడు వ్యాపారులు, షాపు యజమానులను జిఎస్‌టిపై ప్రశ్నించాలని తెలిపారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే బీవీ బడేసాహెబ్ తాత దర్గాను దర్శించుకున్నారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. గోనెగండ్లలో త్వరలోనే అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. డ్రెయినేజీ వ్యవస్థ, పారిశుధ్య నిర్వహణ, సిసి రోడ్లు వంటి మౌలిక వసతులు మెరుగుపరచడంతో పాటు ఊరి చెరువు నీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పత్తిని పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తహశీల్దార్ రాజేశ్వరి, టిడిపి నాయకులు తిరుపతయ్య నాయుడు, మల్లయ్య, తిమ్మారెడ్డి, కృష్ణమ నాయుడు, పెద్ద లక్ష్మన్న, కాంట్రాక్టర్ షేక్షావలీ, కున్నూరు రమణ, మహల్ రహమతుల్లా, పూజారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

దుర్గాదేవిగా అమ్మవారు

ప్రజాశక్తి - చిప్పగిరి

దసరా ఉత్సవాల్లో భాగంగా నేమకల్లు గ్రామంలో అమ్మవారు దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. మంగళవారం గ్రామ పెద్దలు, అమ్మవారి కమిటీ సభ్యులు, వేద పండితులు రాము శాస్త్రి ఆధ్వర్యంలో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మహిళలు తెల్లవారుజామునే పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. మధ్యాహ్నం గ్రామస్తులందరికీ అన్నదానం ఏర్పాటు చేశారు. అమ్మవారి కమిటీ సభ్యులు వినోద్, వెంకటేష్, కన్నా, సుధాకర్, రాము, వీరేష్, వీరభద్రి, ఎర్రిస్వామి, మహేష్, శ్రీనివాసులు, ఉదయ్, గోరా, విష్ణు పాల్గొన్నారు.

నేమకల్లులో దుర్గాదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారు

కూలిన మరుగుదొడ్లు...

- మరిచిన అధికారులు - ఇబ్బందులు పడుతున్న మహిళలు

ప్రజాశక్తి - ఆదోని

కాలం చెల్లిన సామూహిక మరుగుదొడ్లు కూలిపోయాయి. అవసరాలు తీర్చుకునే మరుగుదొడ్లు కూలిపోవడంతో మహిళలు అవస్థలు పడుతున్నారు. కనీస సౌకర్యాలు కూడా కల్పించలేని పరిస్థితుల్లో మున్సిపల్ అధికారులు ఉన్నారా అంటూ మహిళలు ప్రశ్నిస్తున్నారు.

కూలిన సామూహిక మరుగుదొడ్లు (ఫైల్)

పట్టణంలోని నిజాముద్దీన్ కాలనీ చుట్టుపక్కల ప్రాంతాల్లో పేదలు నివాసం ఉంటున్నారు. చిన్న నివాసాల్లో కాపురం ఉంటున్నారు. మరుగుదొడ్డి నిర్మించుకునేందుకు

మరుగుదొడ్డ నిర్మాణానికి టెండర్లు పిలిచాం

- కృష్ణ, మున్సిపల్ కమిషనర్

పట్టణంలో సామూహిక మరుగుదొడ్ల అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించాం. స్వచ్ఛభారత్ కింద నిధులు మంజూరయ్యాయి. అందులో భాగంగానే నిజాముద్దీన్ కాలనీలోనూ సామూహిక మరుగుదొడ్డి నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధం చేశాం. ఇప్పటికే పలుమార్లు టెండర్లు పిలిచాం. పనులు చేపట్టేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. త్వరలోనే సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటాం.

అవకాశమే లేదు. అలాంటి వారి సౌకర్యార్థం పదేళ్ల క్రితం ఐదు గదులు ఉండే మరుగుదొడ్లను నిర్మించారు. సుమారు 300 మంది మహిళలు మరుగుదొడ్లను వినియోగించుకునేవారు. మరుగుదొడ్డు కూలడంతో అవసరాలు తీర్చుకునే మహిళలు ముళ్ల పొదల చాటుకు వెళ్లి ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలు కురవడంతో మోకాళ్ల లోతు నీటిలోనే ఆరు బయటకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని మహిళలు వాపోతున్నారు. మరుగుదొడ్ల నిర్మిస్తామని.. నిధులు వచ్చాయని అధికారులు నెలలుగా చెబుతూనే ఉన్నారు. పనులు చేపట్టేందుకు ఇబ్బందులు, కారణాలు మాత్రం చెప్పడం లేదు. వారి అలసత్వం సామాన్య మహిళలకు శాపంగా మారింది. ఆదోని మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు ఉన్నాయా, లేదా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఆదోనికి నిధులు వచ్చాయని, అరుణ్ జ్యోతి నగర్, అమరావతి నగర్ ప్రాంతాలతో పాటు నిజాముద్దీన్ కాలనీలో మరుగుదొడ్లు నిర్మిస్తామని ఎమ్మెల్యే పార్థసారథి ఇటీవలే ప్రకటన చేశారు. డబ్బులు వస్తే ఎందుకు అభివృద్ధి పనులు చేపట్టడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిజంగానే నిధులు వస్తే నిజాముద్దీన్ కాలనీలో మరుగుదొడ్లు ఎందుకు నిర్మించలేదని మహిళలు నిలదీస్తున్నారు.

ప్రతి కౌన్సిల్‌లోనూ అడుగుతూనే ఉన్నాం

- ఫయాజ్ అహ్మద్, వార్డు కౌన్సిలర్

ప్రతినెలా జరుగుతున్న కౌన్సిల్‌లో మరుగుదొడ్ల విషయం అడుగుతూనే ఉన్నాం. 7 నెలల క్రితం కౌన్సిల్‌లో శాంక్షన్ అయినా 15వ ఫైనాన్స్ నిధుల ద్వారా మైనార్టీ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, నిజాముద్దీన్ కాలనీల్లో డ్రెయినేజీ, రోడ్డు పనులు చేస్తామని చెప్పారు. ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదు. నిర్లక్ష్యం చేస్తే కాలనీ మహిళలతో కలిసి నిరాహార దీక్ష చేపడతాం.

టిడిపిలో గ్రూపు విభేదాలకు చెక్

- ఇన్‌ఛార్జీ జ్యోతిని కలిసేందుకు వెళ్లిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి - దేవనకొండ

ఆలూరు నియోజకవర్గంలోని దేవనకొండ మండలంలో గత ఏడాదిగా ఉన్న టిడిపి గ్రూపు విభేదాలకు చెక్ పడింది. టిడిపి అధిష్టానం ఆలూరు నియోజకవర్గానికి ఇటీవల టిడిపి ఇన్‌ఛార్జిగా వైకుంఠం జ్యోతిని అధికారికంగా ప్రకటించడంతో మంగళవారం వీరభద్ర గౌడ్ గ్రూపులో ఉన్న టిడిపి మండల నాయకులందరూ 43 జీపుల్లో ఆలూరుకు వెళ్లి వైకుంఠం జ్యోతి, ఆమె భర్త శివప్రసాద్‌ను కలిశారు. మండలంలో గ్రూపు విభేదాలకు చోటు లేకుండా అందరూ కలిసికట్టుగా ఒకే తాటి కిందికి వచ్చారు. ఈ సందర్భంగా నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, మలకన్న, బడి గింజల రంగన్న, ఆకుల వీరేష్, బంటుపల్లి వెంకట స్వామి గౌడ్ మాట్లాడుతూ... టిడిపి అధిష్టానం అధికారికంగా వైకుంఠం జ్యోతిని ఆలూరు ఇన్‌ఛార్జిగా ప్రకటించిందని, తాము పార్టీకి కట్టుబడి పార్టీ ఆదేశానుసారం వైకుంఠం జ్యోతికి సహకరించి గ్రామాల్లో టిడిపి బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

టిడిపి మండల నాయకులు

క్రీడల్లోనూ ప్రతిభ చాటాలి

- డాక్టర్ జ్యోతిర్మయి విద్యాసంస్థల అధినేత మురళీ బాబు

ప్రజాశక్తి - ఆదోని

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని డాక్టర్ జ్యోతిర్మయి విద్యా సంస్థల అధినేత కెఎస్.మురళీ బాబు ఆకాంక్షించారు. తమ కళాశాల నుంచి బండారి అఖిల్ సౌత్ జోన్ క్రీడా పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. మంగళవారం పట్టణంలోని డాక్టర్ జ్యోతిర్మయి డిగ్రీ కళాశాలలో క్రీడాకారుడు విద్యార్థి బండారి అఖిల్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తమ కళాశాలకు చెందిన విద్యార్థి బండారి అఖిల్ (డిగ్రీ ద్వితీయ సంవత్సరం) ఇటీవల ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన రాయలసీమ యూనివర్సిటీ ఇంటర్ కాలేజెస్ టోర్నమెంట్ కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఈనెల 4 నుంచి 7 వరకు రాణి చెన్నమ్మ యూనివర్సిటీ బెల్గావి, కర్ణాటకలో జరిగే సౌత్ జోన్ పోటీలకు ఎంపిక కావడం సంతోషకరమని కొనియాడారు. తమ విద్యాసంస్థల్లో చదువుతో పాటు క్రీడలకు సహకరిస్తున్నామన్నారు. బండారి అఖిల్ క్రీడల్లో మరింత రాణించి కళాశాలకు, ఆదోనికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కోచింగ్ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు కె.సురేంద్ర, వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎం.రూప విద్యార్థిని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.స్వామినాథ్ మాట్లాడుతూ... సౌత్ జోన్‌కు ఎంపిక కావడం సంతోషకరమని, విద్యార్థికి తమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు.



క్రీడాకారుడు బండారి అఖిల్‌ను అభినందిస్తున్న మురళీ బాబు

అక్రమ కట్టడాలపై చర్యలు చేపట్టాలి

- రోడ్డుపై కాలనీ వాసుల నిరసన

ప్రజాశక్తి - కోసిగి

కోసిగిలోని ఎస్‌బిఐ బ్యాంకు పక్కన రామక్కమ్మవ్వ గుడికి వెళ్లే దారిలో రోడ్డుపై ఎటువంటి అనుమతులూ లేకుండా ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరారు. మంగళవారం కాలనీవాసులు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. కాలనీవాసులు రామయ్య, మూకన్న, నాగరాజు, ఈరమ్మ మాట్లాడుతూ... 9వ వార్డులో బ్యాంకు పక్కన ఉన్న రోడ్డుపై ఎలాంటి అనుమతులూ లేకుండా ఇష్టానుసారంగా, రోడ్డును సైతం ఆక్రమించి ఏకంగా రోడ్డుపై తెల్లటి గీత వేసి ఇక్కడి వరకు సరిహద్దు ఉందనడం ఎంతవరకు సమంజసమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో అత్యవసర సేవలైన 108 అంబులెన్స్, ఆటోలు కాలనీలోకి రావడానికి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో కాలనీలో నుంచి మెయిన్ రోడ్డుకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఇష్టానుసారంగా అక్రమ కట్టడాలు కడుతుంటే అధికారులు, నాయకులు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎస్‌డబ్ల్యు స్కూల్ పక్కన ఉన్న ప్రభుత్వ బోరింగ్‌ను సైతం ఆక్రమించారని, పాఠశాల స్థలాన్ని, వెనుక వైపు పంచాయతీ స్థలాన్ని ఆక్రమించినా అధికారులు, నాయకులు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని మండిపడ్డారు. అధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చి, పంచాయతీ స్థలాలను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించి అక్కడే ధర్నాకు కూర్చుంటామని హెచ్చరించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కాలనీవాసులను సముదాయించి ధర్నాను విరమింపజేశారు.

రోడ్డుపై నిరసన తెలుపుతున్న కాలనీవాసులు

చేనేత పార్కు నిర్మించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరులో చేనేత పార్కు నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ కోరారు. మంగళవారం సుందరయ్య భవన్‌లో సురేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. గౌస్ దేశాయ్, సిపిఎం నాయకులు పి.గోవిందు మాట్లాడారు. ఎమ్మిగనూరు ప్రాంతంలో చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఎమ్మిగనూ రులో టెక్స్‌టైల్ పార్కు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిసిందని అన్నారు. కేవలం టెక్స్‌టైల్ పార్కు వల్ల చేనేత కార్మికులకు ఉపాధి ఏమాత్రం దొరుకుతుందో ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు. ఇటీవల శాసనసభ సమావేశాల్లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు మీడియా ద్వారా ప్రచురితమైందని చెప్పారు. చేనేతలకు ఎక్కువ ఉపాధి కల్పించే చేనేత పార్కును ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో చంద్రబాబు నాయుడు ఎమ్మిగనూరు టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన చేశారని, ఇటీవల మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే మరోసారి భూమిపూజ చేశారని తెలిపారు. చేనేత కార్మికుల ఉపాధిని పెంచే పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత పార్కుకు విధి విధానాలు రూపొందించి బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. పట్టణంలో 40 శాతం చేనేత కార్మిక జనాభా ఉందని, గతంలో కోఆపరేటివ్ వ్యవస్థ బలంగా ఉండి మాచాని సోమప్ప హయాంలో చేనేత కార్మికులకు ఉపాధి, ఇల్లు కేటాయించారని తెలిపారు. ప్రస్తుతం ఎమ్మిగనూరులో మగ్గాలపై పట్టు చీరలు, పట్టు పంచలు, పట్టు వస్త్రాలు నేస్తున్నారని చెప్పారు. ఈ పట్టు వస్త్రాలకు పట్టణంలో ఎక్స్‌పోర్ట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే బీవీ చేనేత కార్మికులను దృష్టిలో పెట్టుకొని చేనేత పార్కుకు అవసరమైన నిధులను సాధించాలని తెలిపారు. సిపిఎం నాయకులు హనుమంతు, రాముడు, లక్ష్మీ నరసయ్య, సురేష్, రమేష్, అబ్దుల్లా, చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గౌస్ దేశాయ్

ప్రజా సంక్షేమమే కూటమి ధ్యేయం

- టిడిపి మండల అధ్యక్షులు ఖాసీంవలీ

ప్రజాశక్తి - నందవరం

ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని టిడిపి మండల అధ్యక్షులు ఎస్.ఖాసీంవలీ తెలిపారు. మంగళవారం ఆయన మాచాపురం గ్రామంలో పర్యటించారు. ఇంటింటికీ తిరిగి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం పేదల కోసం స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందిం చిందని తెలిపారు. జిఎస్‌టి తగ్గింపు వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. టిడిపి నాయకులు దావీదు కుమారుడు కిరణ్ అనారో గ్యంతో బాధపడుతున్నారని తెలుసుకొని ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. విఆర్ఒ నరసప్ప, మాబు హుస్సేన్, మాబాష పాల్గొన్నారు. **హొళగుంద**లోని బీసీ కాలనీ, బుడుగజంగం, బుడబుక్కల కాలనీల్లో టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శివప్రసాద్ ఆదేశాల మేరకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి, మండల కన్వీనర్ టి.తిప్పయ్య, నాయ కులు చిదానంద, జనసేన మండల కన్వీనర్ అశో క్, డీలర్ లింగప్ప, టిడిపి నాయకులు మల్లికార్జున, హుస్సేన్ పీరా, లక్ష్మన్న, వీరేంద్ర, ఐటిడిపి హనుమంతు, కోనేరు భాస్కర్, మంగయ్య, సిద్ధిక్ సాబ్ పాల్గొన్నారు.

నందవరంలో కార్డులను పంపిణీ చేస్తున్న నాయకులు

హొళగుందలో

బీసీ రుణాలకు ఎగనామం..!

- నిరుద్యోగుల ఎదురుచూపు

ప్రజాశక్తి - నందవరం

బీసీ కార్పొరేషన్ రుణాలకు కూటమి ప్రభుత్వం ఎగనామం పెడుతోంది. రుణాలు పొందేందుకు నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు. కార్పొరేషన్ రుణాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గతంలో కార్పొరేషన్ ఇస్తామని ఎగనామం పెట్టారు. ఇప్పుడు నగదు విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని నిరుద్యోగులు విమర్శలు గుప్పిస్తున్నారు.

కార్పొరేషన్ రుణాలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. 2018 టిడిపి హయాంలో కార్పొరేషన్ రుణాలు ఇస్తామని ఆశ చూపించి చివరిలో ఎగనామం పెట్టారు. గతంలో నెలల తరబడి నాయకులు, బ్యాంకులు, ఎంపిడిఒ కార్యాలయం చుట్టూ తిరిగి చివరికి అర్హత సంపాదించుకున్నామని కొంతమంది లబ్ధిదారులు పేర్కొంటున్నారు. లబ్ధిదారులు రోజూ సెల్‌ఫోన్‌లో స్టేటస్ చూసుకోవడం, బ్యాంకుల చుట్టూ తిరగడం చేశారు. స్టేటస్ సక్సెస్ వచ్చిందని.. రేపు ఖాతాలోకి నగదు బదిలీ అవుతుందని బ్యాంకు వారు తెలపడంతో లబ్ధిదారులు ఆశగా ఎదురు చూశారు. చివరికి చేదు అనుభవం తప్పలేదు. ఖాతాకు జమ కావాల్సిన నగదు 'పసుపు కుంకుమ' పథకం కింద ప్రభుత్వం బదులు చేసుకుందని బ్యాంకు వారు తెలిపారు. డిపాజిట్ కోసం నగదును వడ్డీకి తెచ్చి ఖాతాలో పెట్టుకున్నామని, చలానా కోసం రూ.వేలు ఖర్చు చేసుకున్నామని లబ్ధిదారులు వాపోతున్నారు. టిడిపి నిర్వాకం వల్ల వడ్డీ రూపంలోనూ, చలానా రూపంలోనూ ఆర్థికంగా, తిరిగి తిరిగి శారీరకంగా నష్టపోయామని పేర్కొంటున్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఖాతాలకు నగదు జమ చేస్తామని నాయకులు హామీఇచ్చారు. వారి అంచనాలు తప్పి వైసిపి అధికారంలోకి వచ్చింది. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కార్పొరేషన్ రుణాలను నిర్వీరం చేసింది. ఐదేళ్ల పాలనలో కార్పొరేషన్ల జోలికే వెళ్లలేదు. తిరిగి 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు కార్పొరేషన్ రుణాలు ఇస్తారన్న నమ్మకంతో మండలంలో నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. కార్పొరేషన్ రుణాలు వస్తే వ్యాపారం పెట్టుకొని జీవితంలో స్థిరపడాలని చాలామంది ఎదురుచూస్తున్నారు. వారి ఆశలు ఇప్పట్లో నెరవేరేలా లేవు. కార్పొరేషన్ రుణాలపై కాలయాపన జరుగుతూనే ఉంది.

నిరుద్యోగులను ఆదుకోవాలి

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సి.గురుశేఖర్

మండలంలో నిరుద్యోగులు పెరిగారు. ఉద్యోగావకాశాల్లేక చదువుకున్న వ్యక్తులు వలస వెళ్తు న్నారు. కార్పొరేషన్లకు అర్హత సంపా దించిన నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం త్వరగా నిధులను మంజూరు చేసి ఆదుకోవాలి.

రుణాలు మంజూరు చేయాలి

- సిపిఎం నాయకులు ఎల్లేష్

ముఖ్యమంత్రి చంద్రబాబు కార్పొరేషన్ రుణాలు ఇస్తారన్న నమ్మకంతో మండలంలో నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. కార్పొరేషన్ రుణాలు వస్తే వ్యాపారం పెట్టుకొని జీవితంలో స్థిరపడాలని చాలా మంది ఎదురుచూస్తున్నారు. అర్హత సాధించిన నిరుద్యోగులకు త్వరగా నిధులను మంజూరు చేసి ఆదుకోవాలి.

ఎటువంటి అప్‌డేట్ రాలేదు

- ఇన్‌ఛార్జీ ఎంపిడిఒ కృష్ణమూర్తి

బీసీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఎలాంటి అప్‌డేట్ రాలేదు. వచ్చిన వెంటనే ప్రాసెసింగ్ కొనసాగిస్తాం.

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (SENIOR DIVISION) ADONI
I.P.No. 1/2018

Between:-
M.Suresh Shetty @ M.Suresh Kumar. ...Petitioner
Vs
C.Venkateswara Babu & another. ...Respondents

GENERAL NOTICE

Whereas the above named Petitioner filed Insolvent Petition under Section 6,7,10 & 13 of the Provincial Insolvency Act to declare the Petitioner as insolvent. Hence anybody has got any wants any objection with regard to the above Insolvent Petition are hereby appear before this Hon'ble Court on 10.10.2025 at 10.30 A.M. and answer the said Petition and also anybody wants any objection to appear before this Hon'ble Court, otherwise the Petition will be decided exparte.

//By Court Order//
K. ABDUL RAHIM ANSARI
ADVOCATE, ADONI.

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (SENIOR DIVISION) ADONI
I.P.NO. 19/2025

Between:-
Gooty Mohammed Ghouse. ...Petitioner
Vs
J. Ranga Swamy & 8 others. ...Respondents

GENERAL NOTICE

Whereas the above named Petitioner filed Insolvent Petition under Section 10 of the Provincial Insolvency Act to declare the Petitioner as insolvent. Hence anybody has got any wants any objection with regard to the above Insolvent Petition are hereby appear before this Hon'ble Court on 10.10.2025 at 10.30 A.M. and answer the said Petition and also anybody wants any objection to appear before this Hon'ble Court, otherwise the Petition will be decided exparte.

//By Court Order//
K. ABDUL RAHIM ANSARI
ADVOCATE, ADONI.

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (SENIOR DIVISION) ADONI
I.P.NO. 20/2025

Between:-
M.Marenna. ...Petitioner
Vs
Boya Venkatesh & 10 others. ...Respondents

GENERAL NOTICE

Whereas the above named Petitioner filed Insolvent Petition under Section 10 of the Provincial Insolvency Act to declare the Petitioner as insolvent. Hence anybody has got any wants any objection with regard to the above Insolvent Petition are hereby appear before this Hon'ble Court on 31.10.2025 at 10.30 A.M. and answer the said Petition and also anybody wants any objection to appear before this Hon'ble Court, otherwise the Petition will be decided exparte.

//By Court Order//
K. ABDUL RAHIM ANSARI
ADVOCATE, ADONI.

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (SENIOR DIVISION) ADONI
I.P.NO. 8/2022

Between:-
B.Shivanna. ...Petitioner
Vs
Vadde Hanumanthu & 5 others. ...Respondents

GENERAL NOTICE

Whereas the above named Petitioner filed Insolvent Petition under Section 10 of the Provincial Insolvency Act to declare the Petitioner as insolvent. Hence anybody has got any wants any objection with regard to the above Insolvent Petition are hereby appear before this Hon'ble Court on 30.10.2025 10.30 A.M. and answer the said Petition and also anybody wants any objection to appear before this Hon'ble Court, otherwise the Petition will be decided exparte.

//By Court Order//
K. ABDUL RAHIM ANSARI
ADVOCATE, ADONI.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE & CJM AT BALLARI
S.C.No.39/2020

Between:
The State Bank of India by Its Branch Manager ...Plaintiff
AND
Rangana Gowda ...Defendant

To,
Rangana gowda S/o Sangana Gowda aged about 40 years, agriculturist R/o 1-128, Sirugapuram Village Halaravi Mandalam, Kokkarachedu, (Kurnool District) Andhra Pradesh.

NOTICE

WHEREAS The plaintiff has instituted the instant suit claim of Rs. 64,479/- against you. You are hereby summoned to appear in this court on 14/11/2025 at 11.00 a.m. either in person or by an Advocate duly instructed and able to answer all material questions relating to the plaint failing wherein the matter will be heard and determined exparte.

You are hereby further directed to file on that day, your written statement together with a list of documents upon which you intend to rely.

Given under my hand and seal of this court on this 30th day of Aug 2025.

(By Order of the Court)
A.MUKTHA BAI, Advocate for the Plaintiff
Chief Ministerial Officer Principal Senior Civil Judge & CJM Court Ballari

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P 63/2025

నన్నూరి వెంకటేశ్వర్లు .. పిటిషనర్
వర్సస్
నన్నూరి అలియాస్ అలామురి శిరీష ..రెస్పాండెంట్

టు,
<u>రెస్పాండెంట్ చిరునామా</u>
నన్నూరి అలియాస్ అలామురి శిరీష
భర్త నన్నూరి వెంకటేశ్వర్లు, తండ్రి అలామురి రామన్న, వయసు సుమారు 26 సంవత్సరాలు, హిందూ, గృహిణి, నివాసం సంత దెగ్గర, రుద్రవరం గ్రామం, పోస్టు మరియు మండలం, కర్నూలు జిల్లా, పిన్–518452.

పై నెంబరు దావాలో వాది దావా ప్లైంటు పరిహారం రాగోరి మీ పై మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 24వ తేదీ అక్టోబర్ నెల 2025 సం: లో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేని చో మీ పరోక్షమునందు దావా విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
శ్రీ షేక్ యాసిన్ బాషా,
పిటిషనర్ తరుపు అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9346513649

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) :: ADONI.
I.P. No. 22/2023.

Between:
M. Yahiya. ...Petitioner.
AND
S. Dood Peera & 6 others. ...Respondents.

GENERAL NOTICE.

To
1. S. Dood Peera, S/o S. Alla Bakash, H.No. 18/667-A, Opp: to Sharada Committee Eng. Med. School, YEMMIGANUR.
2. C. Chand Basha, Father's Name not known, H.No.15/155, Old Chunnam Bhatti Street, YEMMIGANUR.
3. M. Shaikshavali, S/o Mahamood Baig, D.No. 15/127, Chunnam Bhatti Street, YEMMIGANUR.
4. Mekala Pedda Ayyappa, Father's Name not known, R/O BANAVASI MALAKAPURAM VILLAGE, Yemmiganur (M).
5. S.K. Anwar Basha, Father's Name not known, H.No. 15/237, Chunnam Bhatti Street, YEMMIGANUR.
6. K. Machi Basha, Father's Name not known, H.No. 15/7, Near Masjid, Minority Colony, YEMMIGANUR.
7. K. Vali, S/o Pedda Bade Sab, H.No. 16/261, Chunnam Bhatti Street, YEMMIGANUR.

Whereas the above named Petitioner has filed the above I.P. against the Respondents in this Hon'ble Court to declare the Petitioner as an Insolvent and allow the above petition accordingly. The above case is posted to 20-11-2025.

Therefore you are hereby informed to appear before this Hon'ble Court in-person or through a Pleader on 20-11-2025 at 10.30 a.m., failing which the matter will be heard and decided in your absence.

By Order of the Court.
J. VENKATESULU,
ADVOCATE FOR THE PETITIONER, ADONI.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) :: ADONI.
I.P. No. 01/2023.

Between:
A.Eeresha, S/o Late A. Mallikarjuna, Hindu, aged about 56 years, R/o H.No. 11/416/2, Havannapet, ADONI Town, Kurnool Dist. ...Petitioner.
AND
1) V. Venkateswarlu, S/o Kondaiah, Hindu, H.No. 18/45-A, Adoni.
2) G. Prakash Rao, S/o Yellappa Rao, Hindu, H.No. 25/655, Havannapeta, Adoni.
3) H. Anjaiah Setty, S/o Veerabhadrappa Setty, Hindu, Thirumala Nagar, Adoni.
4) Ramesh, S/o Pompanna, Hindu, R/o Veerasaiva Kalyana Mantapam, Maratgeri, Adoni.
5) B. Dhanunjaya, S/o B. Maddiletti, Hindu, D.No. 1/541/178, MIG Colony, Opp: Corporation Bank, Adoni.
6) K. Raju, S/o K. Eranna, Hindu, Near Ganesh Automobile, Yemmiganur Turning, Adoni.
7) Shaheen, W/o Nisar Ahmed, Muslim, R/o H.No. 1/541/22, Raghavendra Colony, Adoni.
8) Ashok Kumar, S/o K. Ramachandrappa, Hindu, R/o Near S.S.V. Tailors, Kowdalpet, Adoni.
9) Shriram City Finance Corporatio, Adoni. ...Respondents.

GENERAL NOTICE.

Whereas the above named Petitioner has filed the above I.P. against the Respondents in this Hon'ble Court to declare the Petitioner as an Insolvent and allow the above petition accordingly. The above case is posted to 07-11-2025.

Therefore you are hereby informed to appear before this Hon'ble Court in-person or through a Pleader on 07-11-2025 at 10.30 a.m., failing which the matter will be heard and decided in your absence.

By Order of the Court.
Place: ADONI,
Date: 12-09-2025.

K.S. Tabrez,
Advocate for the Petitioner, Adoni.